# సహకార వారోత్సవాలు గుర్తుకొస్తున్న వేళ....

మన ముద్ర కో-ఆపరేటివ్ సొసైటీ మూడు పువ్వులు - ఆరు కాయలుగా వర్ధిల్లుతున్న సమయంలో ప్రతి యేటా నవంబరు 14 నుండి 20 ల మధ్యలో మన కార్యాలయాల సహకార జెండాలు ఎగురవేసేవాళ్ళము. 2018 నవంబరులో నేను సహకారంలో ఉపకారం అంటూ ప్రముఖ ఆంధ్రజ్యోతి దినపత్రిక నందు వ్రాసిన వ్యాసం గుర్తుకు వస్తున్నది. ఆ వ్యాసంలోని సారంశం ప్రకారం నిజంగానే మనకు అనేక దుష్ట శక్తులు అపకారం చేశాయి. 2019 నవంబరులో ఈ సహకార వారోత్సవాల సందర్భంగా ఢిల్లీలో కొంతమంది తెలుగు రాష్ట్రాల విద్యార్థినీ విద్యార్థులకు ఎన్.సి.యు.ఐ.క్యాంపస్‌లో నేరుగా కేంద్రమంత్రి చేత పొదుపు వ్యాసాల విజేతలకు బహుమతులు అందజేశాము. 2020లో ఇదే సహకార వారోత్సవాల నందు తెలంగాణ మానవహక్కుల కమీషన్ ఛైర్మన్ జి. చంద్రయ్యకు నెల్సన్‌మండేలా అవార్డ్ ఢిల్లీలో ఎన్.సి.యు.ఐ. క్యాంపస్ నందు కేంద్రమంత్రి చేత ఇప్పించిన విషయం అందరికీ తెలిసిందే. అదే సందర్భంలో కొంతమంది నిజాయితీ ఉ ద్యోగులను ఢిల్లీకి తీసుకెళ్ళి అనేక ప్రదేశాలతో పాటు ఆగ్రా నందలి తాజ్‌మహల్ చూపించిన జ్ఞాపకాలు కూడా గుర్తుకొస్తున్నాయి. చంద్రయ్యతో పాటు ఢిల్లీకి ఫ్లైట్‌లో వచ్చిన దొంగ జస్టిస్ బి. చంద్రకుమార్ పొడిచిన వెన్నుపోటుతో పాటు... చంద్రయ్య చేతులు ఎత్తేసిన వైనం వంటిది. మరికొన్ని చేదు జ్ఞాపకాలు గత ఏడాది నుండి ఇప్పటివరకు వెంటాడుతుండడంతో నవ్వాలో ఏడవాలో తెలియని స్థితిలో ఉన్నాం. అయితే వచ్చే సహకార వారోత్సవాల సమయానికి మన ముద్ర మళ్ళీ గత వైభవ స్థాయికి వస్తుందని, ముద్ర ద్రోహులు పక్కాగా బొక్కలోకి పోనున్నారని ఖచ్చితంగా చెప్పడమైనది.

**తిప్పినేని రామదాసప్పనాయుడు**

ఛైర్మన్

14-11-2022